GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్
Evening 6PM
సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 123 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
ఆదివారం 08 డిసెంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# నాడు ప్రచార యావ ..నేడు సంక్షేమం తోవ!

వైకాపా అధికారంలో ఉండగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడ చూసినా ఆ పార్టీ రంగులు, జగన్ చిత్రాలే కనిపించేవి.

వైకాపా,డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): అధికారంలో ఉండగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడ చూసినా ఆ పార్టీ రంగులు, జగన్ చిత్రాలే కనిపించేవి. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఇచ్చే చీటీలే కాదు.. అంగన్వాడీ పిల్లల ఆహారంపైనా జగన్ బొమ్మలే ముద్రించేవారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకూ వైకాపా జెండా రంగులే పులిమేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రంగులు తొలిగాయి. పథక లక్ష్యం వివరించేలా ప్రతీకాత్మక చిత్రాలు, ప్రభుత్వాల చిహ్నాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎక్కడా నాయకులు, పార్టీల ఆనవాళ్లు లేకుండా చూస్తున్నారు.



అంగన్వాడీ పోషకాహారం, బియ్యం బస్తాలపై నాడు జగన్ చిత్రం, వైకాపా రంగులు , నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లోగోలు







# విజయసాయిరెడ్డి శకుని లాంటి వ్యక్తి: హోంమంత్రి అనిత


విజయసాయి రెడ్డి శకుని లాంటి వ్యక్తి అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం విశాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.



విశాఖ, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): విజయసాయి రెడ్డి శకుని లాంటి వ్యక్తి అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం విశాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడారు. 2018లో అప్పటి హోం మంత్రి చినరాజప్ప భూమి పూజ చేసిన ఆరిలోవ పోలీస్ స్టేషనను.. ఇవాళ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రారంభించడం సంతోషంగా ఉంది. విశాఖ రోడ్డు ప్రమాద బాధితులకు సహకార కేంద్రం ప్రారంభించాం. రోడ్డు ప్రమాద బాధితులు సంహాయానికి 7995095793 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశాం. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పరంగా శిక్షణ ఇస్తున్నాం. వైకాపా పాపాలు బయట పడుతుంటే ట్వీట్లు పెరుగుతున్నాయి. విజయసాయి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు నేరాల్లో భాగస్వాములయ్యారని బయటకు తెలుస్తోంది. ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి పట్ల విజయసాయి మాటలు బాధాకరం. కాకినాడ పోర్ట్ వ్యవహారంలో అన్ని విషయాలు బయటకు వస్తున్నాయి. వైకాపా నేతలు అందరినీ బెదిరింపులకు గురిచేశారు. బియ్యం అక్రమ రవాణా మీద సీబీసీఐడీ ద్వారా దర్యాప్తు చేస్తున్నాం. ఎక్కడ భూ అక్రమాలు చూసినా, అందులో వైకాపా నేతల పాత్ర ఉంటోంది. విశాఖలో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అక్రమాలు బయటకొచ్చాయి. గడిచిన ఐదేళ్లలో ఒక్క పోలీస్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక దానిపై దృష్టి పెట్టాం. నగరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. బాడీ కెమెరాలు, నూతన ఫేస్ డిటెక్టివ్ సిస్టమ్స్ కొనుగోలు చేశాం. డ్రోన్ కెమెరాలతో గంజాయి గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. ఈగల్ వ్యవస్థ అప్పుడే పని మొదలు పెట్టింది" అని అనిత పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది : మాజీ మంత్రి హరీశ్ రావు

సీఎం రేవంత్ రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శించారు.



హైదరాబాద్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతిమసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రవు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరిట భారాస ఛార్జ్ షీట్ను తెలంగాణ భవన్లో హరీశ్రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు."ముగ్గురు మంత్రులున్నా.. ఖమ్మంలో వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే రాళ్ల దాడి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైంది. అశాంతి, అలజడితో రాష్ట్రం అట్టుడుకుతోంది. కాంగ్రెస్ హయాంలో 9 చోట్ల మతకలహాలు జరిగాయి. హైడ్రా పేరిట కూల్చివేతలు ప్రారంభించి అరాచకం సృష్టించారు. మద్యం విక్రయాలు పెంచాలని మెమోలు ఇచ్చారు. గాంధీభవన్ లో ఇచ్చే సూచనల ఆధారంగా చట్టాలు చేస్తున్నారు" అని హరీశ్రావు ఆరోపించారు.

# చెట్టును ఢీకొట్టిన కారు .. నలుగురి దుర్మరణం

పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లి సమీపంలో అద్దంకి-నార్కట్పల్లి హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది.




పిడుగురాళ్ల, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లి సమీపంలో అద్దంకి-నార్కట్పల్లి హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. గీతికా స్కూల్ వద్ద చెట్టును కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. క్షతగాత్రులను పిడుగురాళ్లలోని ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా ప్రాథమికంగా నిర్ధరించారు.మృతులను శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం సిరిపురానికి చెందిన తుళ్లూరు సురేశ్, వనిత, యోగులు, వెంకటేశ్వర్లుగా గుర్తించారు. తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొత్తకారుకు పూజలు చేయించేందుకు వీరంతా కొండగట్టుకు వెళ్లారు.

# ఆ చెప్పుల విలువ రూ.23 కోట్లు..!

20 ఏళ్ల క్రితం దొంగతనానికి గురైన జూడీ గార్లాండ్ ధరించిన చెప్పులను తాజాగా వేలం వేశారు.



డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): అమెరికాకు చెందిన నటి, గాయకురాలు జూడి గర్లాండ్ 'ది విజార్డ్ ఆఫ్ ఓజ్' చిత్రంలో ధరించిన రుబీ చెప్పులను తాజాగా వేలం వేశారు. ఇవి ఏకంగా 28 మిలియన్ డాలర్లు (రూ.23 కోట్లకు పైగా) పలికాయి. దాదాపు 20 ఏళ్ల క్రితం చోరీకి గురైన ఆ చెప్పులు తాజా వేలంలో అంత ధర పలకడం విశేషం. డాలస్కు చెందిన ఓ సంస్థ ఈ వేలాన్ని నిర్వహించింది.జూడి గార్లాండ్.. 'ది విజార్డ్ ఆఫ్ ఓజ్' చిత్రంలో ఈ చెప్పులను ధరించిన అనంతరం.. మిన్నెసోటాలోని మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు. 2005లో అవి చోరీకి గురయ్యాయి. ఆ తర్వాత ఎఫ్బీఐ అధికారులు దర్యాప్తు చేపట్టి 2018లో వాటిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. తాజాగా శనివారం వాటిని వేలం వేశారు. అవి ఎవరు కొనుగోలు చేశారనే వివరాలు మాత్రం తెలియరాలేదు. మరోవైపు.. అదే చిత్రంలో వికెడ్ విచ్ ఆఫ్ ది వెస్ట్ పాత్రలో నటించిన మార్గరెట్ హామిల్టన్ ధరించిన టోపీని కూడా వేలం వేశారు. అది 2.4 మిలియన్ డాలర్లు పలికింది.

# ఛత్తీస్ గఢ్ లో పోలీసు బేస్ క్యాంప్పై మావోయిస్టుల దాడి

ఛత్తీస్ గఢ్ లో పోలీసు బేస్ క్యాంప్పై మరోసారి మావోయిస్టుల దాడులు జరిగాయి.



బీజాపూర్,డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): ఛత్తీస్ గఢ్ లో పోలీసు బేస్ క్యాంప్పై మరోసారి మావోయిస్టుల దాడులు జరిగాయి. బీజాపూర్ జిల్లాలోని జీడిపల్లి-2 పోలీసు బేస్ క్యాంప్పై మావోయిస్టులు రాకెట్ లాంచర్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, వారికి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఓ జవానుకు గాయాలయ్యాయి. రెండు రోజుల వ్యవధిలో ఇది మావోయిస్టులు రెండో దాడి.

# సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్య ..ఉప్పల్ రైల్వే స్టేషన్లో నిలిచిన రైళ్లు

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుంచి నాగుర్ వెళ్లే వందే భారత్, ఢిల్లీ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రాజధాని ఎక్స్ప్రెస్ రైళ్లు అరగంట పాటు నిలిచిపోయాయి



కమలాపూర్ , డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుంచి నాగ్పుర్ వెళ్లే వందే భారత్, దిల్లీ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రాజధాని ఎక్స్ప్రెస్ రైళ్లు అరగంట పాటు నిలిచిపోయాయి. సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్యతో ఈ ఘటన చోటు చేసుకుంది.అనంతరం వీటిని రైల్వే అధికారులు స్టేషన్ నుంచి పంపించారు.ఉప్పల్ స్టేషన్లో సింగరేణి ప్యాసింజర్ 20 నిమిషాలుగా ఆగిపోయింది. మెయిన్లైన్లో గూడ్స్ రైలు కూడా ఆగింది. మరోవైపు సిగ్నలింగ్ సమస్య కారణంగా ఉప్పల్ ఆర్వోబీ సమీపంలో రైల్వే గేటు తెరుచుకోకపోడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# టీఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

టీఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. దీని ద్వారా తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నారు.



హైదరాబాద్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): టీఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. దీని ద్వారా తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నారు. హైదరాబాద్లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన .మీసేవ మొబైల్ యాప్ను శ్రీధరాబాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.

# విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి : బుద్ధా వెంకన్న

వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డిపై తెదేపా నేత బుద్ధా వెంకన్న ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబుపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబును కోరారు.



విజయవాడ, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్): వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డిపై తెదేపా నేత బుద్ధా వెంకన్న ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబుపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబును కోరారు. అనంతరం వెంకన్న మీడియాతో మాట్లాడారు."విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. కాకినాడ పోర్టును బలవంతంగా లాక్కున్నారనేది వాస్తవం కాదా? ఆదాయం వచ్చే ఆస్తులను ఎవరూ అమ్ముకోరు. మరి కేవీ రావు దగ్గర ఎలా తీసుకున్నారో చెప్పగలరా? 2019 నుంచి 2024 మధ్య వైకాపా నేతలు చేసిన దారుణాలు అన్నీఇన్నీ కావు. ఎంతోమంది బాధితులు ఇప్పుడు పోలీసులకు, కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారు. కేవీ రావు కూడా ఇదే విధంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. కులాన్ని అంటగడతారా?జగన్ తప్పు చేయలేదని.. ఆస్తులు లాక్కోలేదని నిరూపించే దమ్ము విజయసాయిరెడ్డికి ఉందా? మీ తప్పులు, పాపాలను ఎత్తి చూపితే.. కులం పేరుతో కుట్రలు చేస్తారా? విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు అతనిలోని ఉన్మాదానికి పరాకాష్ఠ. ఆయన్ను అరెస్ట్ చేయాలి. కాకినాడ పోర్టు అంశాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారు. ఆయన మూల్యం చెల్లించుకోక తప్పదు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం" అని బుద్ధా వెంకన్న అన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పెషల్



# రిలీజ్ లేటైనా ఫర్వాలేదు.. హిట్ కావాలి : డైరెక్టర్ కు అభిమాని రిక్వెస్ట్

హిట్ కావాలంటూ ఓ అభిమాని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేయగా దర్శకుడు వెంకీ కుడుముల స్పందించారు.



సోషల్ మీడియా వేదికగా సినీ ప్రియులు తమ అభిప్రాయం వ్యక్తం చేసినా, అప్డేట్స్ కోరినా ఆయా నిర్మాణ సంస్థలు, దర్శకులు, నటులు స్పందిస్తుంటారు. ఈసారి హీరో నితిన్ కు మంచి హిట్ కావాలంటూ ఓ అభిమాని 'ఎక్స్'లో పోస్టు పెట్టగా దర్శకుడు వెంకీ కుడుముల రియాక్ట్ అయ్యారు.ఇదీ చదవండి. ఈ మాట చెబుతున్నందుకు సారీ.. 'పుష్ప2'పై ఆర్జీవీ రివ్యూ"వెంకీ అన్నా.. కొన్ని ఫ్లాప్స్ తర్వాత నితిన్కు 'భీష్మ' రూపంలో విజయం దక్కేలా చేశావు. మళ్లీ 'రాబిన్హుడ్' సినిమాతో బ్లాక్ బస్టర్ ఇస్తావన్న నమ్మకంతో ఉన్నాం. రిలీజ్ లేటైనా ఫర్వాలేదు.. మాకు హిట్ కావాలి" అని సదరు అభిమాని రిక్వెస్ట్ పెట్టాడు. "మూవీ ఎడిటింగ్ లాక్ చేసి చెబుతున్నా బ్రదర్.. 'రాబిన్ హుడ్' తప్పకుండా ఎంటర్టైన్ చేస్తుంది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని నమ్మకంగా ఉన్నాం. సపోర్ట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు" అని దర్శకుడు పేర్కొన్నారు.నాగశౌర్య హీరోగా రూపొందించిన 'చలో' తో తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకులను మెప్పించారు. వెంకీ. రెండో చిత్రం 'భీష్మ' . మూడో సినిమా 'రాబిన్ హుడ్'. యాక్షన్, వినోదం సమపాళ్లలో ఉన్న కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇందులో నితిన్.. దొంగ, ఏజెంట్ పాత్రల్లో కనిపించనున్నట్టు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. మరి, హీరో అసలు రూపమేంటో తెలియాలంటే వేచి చూడాల్సిందే. శ్రీలీల హీరోయిన్గా నటించిన ఈ మూవీ క్రిస్మస్ కానుకగా ఈ నెల 25న విడుదల కానుంది. మరోవైపు, 'తమ్ముడు' సినిమాతోనూ నితిన్ బిజీగా ఉన్నారు.


## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1935: ప్రముఖ హిందీ సినిమా నటుడు ధర్మేంద్ర జననం.
- 1944: భారతీయ సినిమా నటి షర్మిలా ఠాగూర్ జననం.
- 1942: భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు హేమంత్ కనిత్కర్ జననం.
- 1967: భారతదేశపు మొదటి జలాంతర్గామి, ఐ.ఎన్.ఎస్.కాల్వరి, నౌకాదళప్రవేశం చేసింది.
- 1903: ఆంగ్లభాషా తత్వజ్ఞుడు, జీవశాస్త్రజ్ఞుడు, సమాజశాస్త్రజ్ఞుడు హెర్బర్ట్ స్పెన్సర్ మరణం (జననం.1820).
- 1938: ప్రముఖ పార్లమెంటు సభ్యురాలు, సంఘ సేవకురాలు ఎ.కె.ప్రేమాజం జననం.
- 2002: ప్రముఖ కార్టూనిస్ట్ భగవాన్ మరణం (జననం: 1939).
- 2014: ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి మరణం (జ.1927).(చిత్రంలో)


ధర్మేంద్ర


షర్మిలా ఠాగూర్


జలాంతర్గామి,


హెర్బర్ట్ స్పెన్సర్


భగవాన్


కృష్ణమూర్తి

రిపబ్లిక్ సినిమా CINEMA

## అసత్య ప్రచారాన్ని ఆపండి : ఏఆర్ రెహమాన్ కుమార్తె

తన తండ్రి విషయంలో జరుగుతున్న ప్రచారంపై ఖతీజా రెహమాన్ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా రూమర్స్ ఖండించారు.



ఏఆర్ రెహమాన్ సినీ కెరీర్ విషయంలో జరుగుతున్న ప్రచారంపై ఆయన కుమార్తె ఖతీజా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. వైవాహిక బంధానికి ఇటీవల స్వస్తి పలికిన రెహమాన్.. సంగీతానికి కొంతకాలం దూరంగా ఉండనున్నారంటూ కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. రెహమాన్ మ్యూజిక్ని మిస్ అవ్వాల్సిందేనా? అంటూ సామాజిక మాధ్యమాల్లోనూ పలువురు సంగీత ప్రియులు పోస్టులు పెట్టారు.వాటిపై ఇప్పటికే 'ఎక్స్' వేదికగా ఖతీజా రియాక్ట్ అవుతూ.. అందులో నిజం లేదని చెప్పినా రూమర్స్ వస్తూనే ఉన్నాయి. దాంతో, ఇన్స్టాగ్రామ్ వేదికగా మరోసారి స్పందించారు. 'దయచేసి అసత్య ప్రచారాన్ని ఆపండి' అని విజ్ఞప్తి చేశారు. విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందినట్టు సంబంధిత వార్తను ప్రచురించిన ఓ మీడియాను కోట్ చేస్తూ అలా రాయడం సబబు కాదన్నారు.

## నిరాడంబరంగా జయరామ్ తనయుడి వివాహం

నటుడు కాళిదాస్ జయరామ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.





జయరామ్ తనయుడు, నటుడు కాళిదాస్ ఓ ఇంటివాడయ్యారు. మోడల్ తరిణిని పెళ్లి చేసుకున్నారు. కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ దేవాలయంలో ఆదివారం ఉదయం జరిగిన వేడుకకు ఇరు కుటుంబాలతోపాటు కేంద్ర పర్యాటక సహాయ మంత్రి సురేశ్ గోపి దంపతులు హాజరయ్యారు. పెళ్లి ఫొటోలను కాళిదాస్ సోషల్ మీడియా వేదికగా పంచుకోగా.. అభిమానులు, నెటిజన్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు."కాళిదాస్ వివాహం ఈ గుడిలో జరగడం ఆనందంగా ఉంది. కేరళ నలుమూలల నుంచి వచ్చి వధూవరులను ఆశీర్వదించిన వారికి కృతజ్ఞతలు. ఈ సందడంతా చూస్తుంటే 32 ఏళ్ల క్రితం జరిగిన నా పెళ్లి గుర్తొచ్చింది" అని జయరామ్ స్థానిక మీడియాకు తెలిపారు. కాళిదాస్, తరిణి కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. పెద్దల అంగీకారంతో ఇప్పుడు ఒక్కటయ్యారు.మలయాళ నటుడు జయరామ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. హీరో, హీరోయిన్ల తండ్రి పాత్రకు ఆయన కేరాఫ్ గా నిలిచారు. 'అల వైకుంఠపురములో', 'హాయ్ నాన్న', 'గుంటూరు కారం' తదితర సినిమాలతో అలరించారు. బాల నటుడిగా పరిచయమైన కాళిదాస్.. తర్వాత హీరోగా మారారు. 'పూమరమ్', 'హ్యాపీ సర్దార్' తదితర మలయాళ సినిమాల్లో నటించిన ఆయన 'విక్రమ్', 'రాయన్'లో కీలక పాత్రలు పోషించి తమిళ్, తెలుగు ప్రేక్షకులకూ చేరువయ్యారు.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## ఇన్నింగ్స్ ఓటమిని తప్పించిన నితీశ్ .. ఆసీస్ లక్ష్యం 19 పరుగులు

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత్కు తొలి ఓటమి ఎదురుకానుంది. పింక్ బాల్ టెస్టులో ఆసీస్ ఎదుట కేవలం 19 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది.



పింక్ బాల్ టెస్టులో భారత్ ఓటమి ఖాయం. అయితే.. ఇన్నింగ్స్ ఓటమి భయం మాత్రం తప్పింది. తొలి ఇన్నింగ్స్ లోటు 157 పరుగులతో రెండో ఇన్నింగ్స్ను ప్రారంభించిన టీమ్ ఇండియా 175 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42) మరోసారి విలువైన పరుగులు చేసి భారత్ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించాడు. దీంతో ఆస్ట్రేలియా ఎదుట కేవలం 19 పరుగుల స్వల్ప లక్ష్యం మాత్రమే ఉంది. తొలి ఇన్నింగ్స్లో భారత్ 180 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆసీస్ 337 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.కమిన్స్ ఐదు వికెట్లుఓవర్నైట్ 128/5 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్కు తొలి ఓవర్లోనే షాక్ తగిలింది. రిషబ్ పంత్ (28) అదనంగా ఒక్క పరుగు కూడా జోడించకుండా స్టార్క్ బౌలింగ్లో ఔటయ్యాడు. ఎడ్జ్ తీసుకున్న బంతి నేరుగా స్లిప్లోని స్టీవ్ స్మిత్ చేతిలో పడింది. అనంతరం వచ్చిన అశ్విన్ (7) కాసేపు క్రీజ్లో నిలబడేందుకు ప్రయత్నించాడు. కానీ, కమిన్స్ షార్ట్ పిచ్ బంతిని అర్థం చేసుకోలేక కీపర్ చేతికి చిక్కాడు. హర్షిత్ (0: 12 బంతుల్లో) రెండు ఓవర్లపాటు క్రీజ్లో ఉన్నా.. పరుగుల ఖాతా తెరవలేదు. చివర్లో దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన నితీశ్ను కమిన్స్ బుట్టలో వేశాడు. థర్డ్ మ్యాన్ దిశగా ర్యాంప్ చేసిన బంతిని మెక్స్వీనీ అందుకొన్నాడు.దీంతో కమిన్స్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. భారత ఇన్నింగ్స్లో నితీశ్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. చివర్లో సిరాజ్ (7) దూకుడుగా ఆడటంతో ఆసీస్ ఎదుట కనీసం ఈ మాత్రం స్కోరైనా భారత్ ఉంచగలిగింది. ఆసీస్ బౌలర్లలో కమిన్స్ 5, బోలాండ్ 3, స్టార్క్ 2 వికెట్లు తీశారు.

## ఫ్యాషన్


## బాత్రూమ్ చిన్నగా ఉందనుకుంటున్నారా.. ఈ మార్పులు చేస్తే పెద్దగా కనిపిస్తుంది



రోజురోజుకి అన్ని ధరలు పెరిగినట్లుగానే భూముల ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో చాలా మంది చిన్న స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడం.. అపార్ట్మెంట్స్లో అడ్జస్ట్ అవ్వడం జరుగుతుంది. అలాంటప్పుడు ఇల్లు కాస్తా ఇరుగ్గానే ఉంటుంది. ఇక బాత్రూమ్లకి స్పేస్ ఎక్కువగా ఇస్తే రూమ్స్ చిన్నగా మారతాయని బాత్రూమ్స్ని చిన్నగా కటిస్తున్నారు. అలా కట్టించుకున్న బాత్రూమ్స్ పెద్దగా కనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.



### అద్దాలు..



బాత్రూమ్లో సింక్ ఉంటే దాని వెనుకాలే పెద్ద అద్దం పెట్టించండి. దీంతో బాత్రూమ్ చూడ్డానికి పెద్దగా కనిపిస్తుంది. దీనికి కారణం అపోజిట్ సైడ్పై రిఫ్లెక్షన్. అంతేకాదు, మిర్రర్పైన లైటింగ్ అరెంజ్ చేయండి. దీంతో బాత్రూమ్ మంచి బ్రైట్గా అదే విధంగా పెద్దగా కనిపిస్తుంది.

### వానిటీ పెట్టడం..



వానిటీ అంటే షెల్ఫ్లులాంటివి వీటిని రూమ్లో ఫిట్ చేయాలి. దీని వల్ల అన్నీ సామాన్లని అందులో పెట్టొచ్చు. ఆ వానిటీ కూడా మంచి కలర్లో ఉండేలా చూసుకోండి. దీంతో చూడ్డానికి నీట్గా ఉంటుంది. బాత్రూమ్ కూడా పెద్దగా కనిపిస్తుంది. అయితే, ఇది వీలుకాకపోతే కార్నర్స్లో లేదా వేరే చోట షెల్ఫ్లు పెట్టండి. ఇందులో స్పేస్ మిగులుతుంది. వస్తువులు పెట్టుకోవచ్చు. చూడ్డానికి కూడా చక్కగా కనిపిస్తాయి.

### పెద్ద టైల్స్..




బాత్రూమ్ చిన్నగా ఉన్నా.. వాటిలో వాడే టైల్స్ని పెద్దగా ఉండే వాటిని సెలక్ట్ చేసుకోండి. వాటిపై మంచి గ్రాఫిక్ డిజైన్స్ ఉండేలా చూసుకోండి. దీంతో బాత్రూమ్ పెద్దగా కనిపించేలా చేస్తుంది. కాబట్టి, వీటిని మాత్రమే సెలక్ట్ చేసుకోండి. ఇవి చూడ్డానికి ఎంత అందంగా కనిపిస్తాయో బాత్రూమ్ పెద్దగా కనిపించేలా చేస్తాయి.

### డీక్లట్టర్..



అదే విధంగా, కౌంటర్ టాప్స్, మిగతా పార్ట్స్లో ఎక్కువగా గజిబిజీగా ఉండకుండా అన్నింటిని తీసేసి క్లీన్గా ఉంచాలి. దీంతో చూడ్డానికి నీట్గా ఉండడమే కాకుండా బాత్రూమ్ కూడా పెద్దగా కనిపించేలా ఉంటుంది.

### లైట్ కలర్స్..



అదే విధంగా, బాత్రూమ్లో వాడే కలర్స్ కూడా లైట్గా ఉండేవి సెలక్ట్ చేసుకోండి. వైట్, జెంటిల్ బ్లూ, గ్రీన్ వంటివి తీసుకోవడం వల్ల ఓపెన్గా స్పేసియస్గా కనిపిస్తాయి. దీంతో మంచి లుక్ కూడా ఉంటుంది. సీలింగ్కి కూడా సేమ్ కలర్ ఉంటే మంచిది. దీంతో కూడా రూమ్ పెద్దగా కనిపించేలా చేస్తుంది.

